ప్రజాశక్తి

శనివారం 12 ఏప్రిల్ 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

13న యుపిఎస్‌సి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 13న నిర్వహించనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావెల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలను సూక్ష్మ పర్యవేక్షణలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎటువంటి లోటు పాట్లకు తావులేకుండా పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను చేయాలన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సి) ద్వారా నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావెల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో లైజన్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్వైజర్లు, లైజన్ కంఇన్స్పెక్టింగ్ అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డిఏ), నేవల్ అకాడమీ (ఎన్ఏ), కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సిడీఎస్) పరీక్షలను యూపీఎస్సి నిర్వహించనుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1791 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరిలో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షకు 577 మంది, నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డిఏ), నేవల్ అకాడమీ (ఎన్ఏ) పరీక్షకు 1214 మంది హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 6 (ఆరు) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డిఏ), నావెల్ అకాడమీ (ఎన్ఏ) పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉంటుందన్నారు. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సిడీఎస్) పరీక్షలు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 170 మంది ఇన్విజిలేటర్లను, ఆరుగురు వెన్యూ సూపర్వైజర్లు, ఆరు గురు లైజన్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అభ్యర్థులు 30 నిమిషాలు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో స్టేట్ ఆబ్జర్వర్ కె. ప్రశాంత్ కుమార్, యుపిఎస్‌సి అబ్జర్వర్ ఎన్. రాజేశ్వరరావు, డిఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహాం, చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రొయ్య రైతు విలవిల

● కిలోకు రూ.40 నుంచి రూ.80 వరకు ధర తగ్గుదుల



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఆక్వా సాగు సమస్యలను ఎదుర్కొంటోంది. వేసవి పంట చేతికందే సమయానికి రొయ్య ఉత్పత్తుల ధరలు మార్కెట్లో పతనమయ్యాయి. పెట్టిన పెట్టుబడులు చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కృష్ణాజిల్లాలో జిల్లాలో 16,760 మంది రైతులు 25,484 ఎకరాల్లో రొయ్యల పెంపకం చేస్తున్నారు. వర్షాకాలంలో రొయ్యల పెంపకంలో వ్యాధుల తీవ్రత అధికంగా ఉంటోంది. ఈ కారణంగా జనవరిలో సంక్రాంతి పండుగ తర్వాత నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు ఎక్కువగా రొయ్య పిల్లలను రైతులు చెరువుల్లో వదిలారు. ఆక్వా జోన్‌కు వెలుపల ఉన్న చెరువుల్లోనే రొయ్యల పెంపకం ఎక్కువగా జరుగుతోంది. అయితే రొయ్యల సాగు చేపట్టిన రైతుల్లో అత్యధికులకు రాయితీ విద్యుత్ అందడం లేదు. దీంతో 90 రోజుల వ్యవధిలో ఒక ఎకరంలో రొయ్యల పెంచడానికి సగటున రూ.40 వేలు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. దీనికితోడు సీడ్‌కు మరో రూ.40 వేలు, రెండున్నర టన్నుల మేతకు రూ.2.20 లక్షలు, మినరల్స్, ప్రొబయోటిక్స్‌కు రూ.60 వేలు, గ్రోత్ ప్రమోటర్స్, ఆక్సిజన్, విటమిన్ సి తదితర పోషకాలకు రూ.40 వేలు ఖర్చవుతోంది. చెరువు కౌలు రూ.50 వేలు చెల్లించాలి. మొత్తం కలిపితే ఎకరంలో రొయ్యల సాగుకు రూ.4.50 లక్షల వరకు ఖర్చు పెడుతున్నారు. 70 - 90 రోజుల మధ్యలో ఎక్కువ మంది రైతులు చెరువులు పట్టుబడి పడుతున్నారు. ఈ సమయంలో మార్కెట్లో ధరలు పతనం కావడం రొయ్యల పెంపకందారులను ఆందోళనకు గురిచేస్తోంది.

పెట్టుబడులు రావని ఆందోళన

ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో 100 కౌంట్ రొయ్య ధర కిలో రూ.250 ఉండగా ప్రస్తుతం 210కి పడిపోయింది. 50 కౌంట్ ధరలు రూ.370 నుంచి రూ.310కి, 40 కౌంట్ ధర రూ.400 నుంచి 320కు తగ్గింది. ఎక్కువ మొత్తంలో విదేశాలకు ఎగుమతి చేసే 20 కౌంట్ ధరలు రూ.650 నుంచి 560కి పడిపోయాయి. అత్యల్పంగా రూ.40 నుంచి అత్యధికంగా రూ.90 వరకు ధరలు దిగజారాయి. పిల్ల ఎదుగదల లేని చెరువుల్లో ఎక్కువగా 100 కౌంట్‌లో పట్టుబడి చేసి విక్రయిస్తున్నారు. ఈ చెరువుల్లో రెండు టన్నులు దిగుబడి వస్తోంది. కిలో రూ.210 ధరను పరిగణలోకి తీసుకుంటే రైతుకు ఎకరాకు రూ.4.20 లక్షలు మాత్రమే ఆదాయం వస్తోంది. దీంతో పెట్టుబడి ఖర్చులోనే ఎకరాకు రూ.30 వేలు నష్టపోవాల్సి వస్తోంది. కౌంట్ పెరిగిన కొద్దీ దిగుబడి తగ్గుతుంది. 50 కౌంట్ రొయ్యలు ఎకరాకు 1.5 టన్నులు మాత్రమే దిగుబడి వస్తుంది. 50 కౌంట్ ధర మార్కెట్‌లో రూ.310 ఉండటంతో రొయ్య ఉత్పత్తులకు ఎకరాకు రూ.4.65 లక్షలు వస్తోంది. భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టి, రోజువారీ రెక్కల కష్టం చేసిన పెంపకం దారులకు కేవలం రూ.15 వేలు మాత్రమే మిగులుతోంది. ఈ మిగిలిన మొత్తం పెట్టుబడి వడ్డీలకు చాలదని, రెక్కల కష్టం మిగలడం లేదని పెంపకందారులు వాపోతున్నారు.



రొయ్యలు పట్టుబడికి వచ్చే సరికి ధరలు తగ్గాయి
నానుపాత్రుని సత్యనారాయణ, రొయ్యల రైతు, ఇలపర్రు, నందివాడ మండలం

20 ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నాను. రొయ్యల సాగుకు ఖర్చులు భారీగా పెరిగిపోయాయి. 30 కౌంట్‌కు రావాలంటే ఎకరాకు రూ.5.50 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. రొయ్యలు పట్టుబడికి వచ్చే సమయానికి మార్కెట్లో రొయ్యలు కిలోకు రూ.40 నుంచి రూ.80 వరకు ధరలు తగ్గిపోయాయి.



పెట్టుబడి కూడా రాదు
నందూరి డేవిడ్ రాజు, రొయ్యల రైతు, కోడూరు

నాలుగేళ్లుగా ఐదు ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నా. పెట్టుబడులు భారీగా పెరిగాయి. 100 కౌంట్ వనామి రొయ్యల ధర రూ.250 నుంచి రూ.210కి తగ్గిపోయింది. దీంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.



100 కౌంట్ రొయ్యలకు రూ.250 ధర ఇప్పించాలి
జరుగు వెంకటేశ్వరరావు, ఆక్వా రైతు, కోడూరు

వాతావరణ మార్పులు, వ్యాధులు తదితర కారణాలతో ఎక్కువగా 100 కౌంట్ రొయ్యల పట్టుబడి జరుగుతోంది. ఈ కౌంట్ రొయ్యలు ఎకరాకు రెండు టన్నులు దిగుబడి వచ్చినా ప్రస్తుతం ఉన్న రేట్లలో పెట్టిన పెట్టుబడులు రావడం లేదు. 100 కౌంట్ రొయ్యలకు ప్రభుత్వం రూ.250 ధరను కంపెనీలతో ఇప్పించాలి.

మతోన్మాద శక్తులను ఐక్యంగా ఎదుర్కోవాలి

సమైక్యత శంఖారావం పోస్టర్ ఆవిష్కరణలో నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : భిన్నమతాలు, జాతులు, భాషలు, వర్గాలు, సంస్కృతుల సమాహారంగా ఉన్న మనదేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఘర్షణలు సష్టించే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ వంటి మతోన్మాద శక్తులు కుట్రలు చేస్తున్నాయని సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మొనీ జాతీయ కమిటీ చైర్మన్ కె.విజయరావు, రాష్ట్ర సమన్వయకర్త, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు విమర్శించారు. ఈ కుట్రలను ప్రజలు ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న విజయవాడలో జరిగే సమైక్యతా శంఖారావం సదస్సు పోస్టర్‌ను శుక్రవారం విజయవాడ బాలోత్సవ భవన్లో ఆవిష్కరించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. 1947 చట్టం ప్రకారం చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, మసీదులు చర్చిల విషయంలో ఎలాంటి జోక్యం ఉండరాదని, అలాగే బాబ్రీ మసీదు ధ్వంసం తర్వాత 1991 చట్టం ప్రకారం మత ఘర్షణలకు దారితీసే ఎలాంటి చర్యలు ఉండరాదని పేర్కొన్నారు. అయినా దేశంలో మైనారిటీ మతాల పట్ల బిజెపి ఘర్షణలు లేవనెత్తి తన ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు చేస్తోందన్నారు. వందేళ్ల క్రితమే వివేకానంద చికాగోలో మన దేశ ఔన్నత్యంపై ప్రసంగించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజలందరి ఆమోదం లేకుండా వక్ఫ్ చట్టాన్ని సవరిస్తూ పార్లమెంట్లో ఆమోదించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, మైనారిటీ హక్కుల రాష్ట్ర కన్వీనర్ షేక్ బాజీ, సీనియర్ న్యాయవాది మతీన్, సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మొనీ కార్యదర్శి అబ్దుల్ రహేమన్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై.కేశవరావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు కె.శ్రీదేవి, పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సూర్యారావు, అరసం నాయకులు మోతుకూరి అరుణకుమార్, జెవివి నాయకులు కె.శ్రీనివాసరావు, రఫీ అహ్మద్, సలాముద్దీన్, సిఐటియు నాయకులు కె.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కషి చేసిన సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలేని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని పింగళివెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జ్యోతిరావు (మిగతా 2లో)

విద్యుత్ భారాలపై ప్రజా ఉద్యమం

సిపిఎం విస్తృత సమావేశం నిర్ణయం

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. ఇంటింటికీ స్టిక్కర్లు, కరపత్రాలతో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో సిపిఎం విజయవాడ నగర కమిటీల విస్తత సమావేశం బి.రమణరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఇళ్లు, పట్టాలు, మంచినీరు, డ్రైనేజీ, పౌర సమస్యలు, కాలుష్యం, గంజాయి, మత్తు పదార్థాలు, ప్రజలపై భారాలు తదితర సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల రూపంలో ప్రజలపై వేసిన భారాలు, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకంగా విస్తత ప్రజా ఉద్యమం సాగించాలని సమావేశం నిర్ణయించింది. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసి "స్మార్ట్ మీటర్లు వద్దు ... విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి" అన్న నినాదంతో ఉన్న స్టిక్కర్లు అంటించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సిపిఎం నగర నేతలు బోయి సత్యబాబు, పి.కష్ణ పాల్గొన్నారు.



స్టిక్కర్ల ఆవిష్కరణలో సిపిఎం నేతలు బాబురావు, శ్రీదేవి, రమణరావు, సత్యబాబు, కృష్ణ తదితరులు



డిఆర్‌ఒకు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టు సంఘాల నేతలు

సాక్షి ఎడిటర్‌పై కేసులను ఎత్తివేయాలి

ధర్నాలో జర్నలిస్టు సంఘాల నేతల డిమాండ్

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేత

విజయవాడ : సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డి, మరో ఆరుగురు పాత్రికేయులపై క్రిమినల్ కేసులు బనాయించడాన్ని ఏపీయూడబ్ల్యూజే, సామ్నా తీవ్రంగా ఖండించాయి. సాక్షి ఎడిటర్, పాత్రికేయులపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో డీఆర్వో ఎం.లక్ష్మి నరసింహంను కలిసి వినతిపత్రం అందజేశాయి. ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాబు, చిన్న, మధ్యతరహా పత్రికల సంఘం(సామ్నా) రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి పీచ్.రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే అర్బన్ శాఖ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు తదితరులు డీఆర్వోకు వినతి పతం అందజేశారు. అనంతరం డీఆర్వో కార్యాలయంలో ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, క్రిమినల్ కేసులు ఎత్తివేయాలి, పత్రికాస్వేచ్ఛను కాపాడాలంటూ నినాదాలు చేశారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ ఖండన

సాక్షి దినపత్రిక సంపాదకులు ధనుంజయ రెడ్డితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ఆరుగురు జర్నలిస్టులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించారు. ధనుంజయ రెడ్డి, ఇతర జర్నలిస్టులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, జర్నలిస్టులను భయబ్రాంతులకు గురిచేసే చర్యలకు పోలీసులు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల మున్సిపల్ కమిషనర్ల భేటీ

ప్రజాశక్తి - కంకిపాడు : విజయవాడ నగరంలోని హోటల్ తన్మయి ఇన్‌లో శుక్రవారం కష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన మున్సిపల్ కమిషనర్లతో రీజనల్ డైరెక్టర్ కం అప్పిలేట్ కమిషనర్, రాజమహేంద్రవరం సిహెచ్.నాగ నరసింహారావు సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీల అభివద్ధి తదితర అంశాలపై సమీక్షించారు. పట్టణాల అభివృద్ధికి మున్సిపల్ కమిషనర్లు కషి చేయాలని కోరారు.

జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు సామాజిక ఉద్యమానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. జ్యోతిరావు పూలే భారతీయులంతా ఒకటే అని, సమాజంలో అసమానతలకు రూపు మాపి ప్రతి ఒక్కరూ సమానమే అనే భావనకు ఆద్యుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. మానవుడికి విద్య జ్ఞాన జ్యోతిలాంటిదని మహాత్మ జ్యోతిరావు పూలే విశ్వసించేవారన్నారు. ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అచారించాల్సిన అవసరం ఉందన్నారు. 19వ శతాబ్దంలో ఫ్రెంచ్ ఉద్యమంలో పాల్గొని పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిసలు పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాటం చేయడంతో పాటు సాదికారత దిశగా కషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కలెక్టర్ అన్నారు. గాంధీజీ కంటే ముందే మహాత్మా అని బిరుదు పొందడం ఆమన దార్శనీకతకు నిదర్శనం అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిసలు కషి చేసిన వ్యక్తి పూలే అని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి యం. లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరరెడ్డి, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి. కె. లక్ష్మీదేవమ్మ, సహాయ సంక్షేమ అధికారి పి. శ్రీనివాసరావు, బిసి కార్పోరేషన్ ఏఇవో కె. రాజేంద్రబాబు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రజనీకుమారి, హేమప్రియ, ఆంజనేయులు పాల్గొన్నారు.

పలు సంక్షేమ పథకాలు అమలు

విఎంసి ఇన్ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి - విజయవాడ : రాగ్ పిక్కర్స్ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. నగరపాలక సంస్థ, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాజరాజేశ్వరి పేట సానిటరీ ఇన్స్పెక్టర్ బిల్డింగ్‌లో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాగ్ పిక్కర్స్ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం వారు అందించే పథకాలైన నమస్తే పథకంతో వారికి ఎంతో మంచి చేకూరుతుందని అన్నారు. అందులో భాగంగా వారికి 5 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమా, ఉన్నతమైన చదువులకు ఫీజు వాపసు, వారు రాగ్ పిక్కర్స్ చేసుకోవడానికి అనువుగా ఒక వెహికల్ సమకూర్చినందుకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందించేందుకు నమస్తే పథకం ఉందని వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారికి ఆధార్ కార్డు లింకేజ్ చేస్తూ, వారికి జీరో బాలన్స్ ఎకౌంటు బ్యాంకులో తెరిచేందుకు సహాయపడి, ప్రొఫైలింగ్ చేస్తున్నామని అన్నారు.రాగ్ పిక్కర్స్ సంక్షేమ మరియు పురోగతి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాల ద్వారా వారికేంతో లబ్ధి చేకూరుతుందని, కావున నగరపాలక సంస్థ వారు చేస్తున్న ప్రొఫైలింగ్ లో వాళ్లు పాల్గొని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ తరపున నోడల్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్ ఉన్నారని, ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న వారికి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర కార్పొరేషన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, దళిత్ బహుజన్ రిసోర్స్ సెంటర్ సీఈవో అల్లాడి దేవకుమార్, డిప్యూటీ డైరెక్టర్ సామ్యూల్ అనిల్ కుమార్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల్ కష్ణ నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి రావ్ పూలేకు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : మహాత్మ జ్యోతి రావు పూలే 198 వ జయంతి సందర్భంగా కెవిపిఎస్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాణి గారి తోట లోని సుందరయ్య గ్రంథాలయం వద్ద ఆయన చిత్రపటానికి కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ సాంఘిక సంస్కర్త పూలేను



ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరి వెంకటేశ్వరరావు, ఆదాం గురవయ్య, కోటిరెడ్డి, కష్ణ బసవయ్య, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ విఎంసి క్యాష్ కౌంటర్లు

ప్రజాశక్తి - విజయవాడ : సెలవు రోజుల్లో కూడా క్యాష్ కౌంటర్లన్నీ అందుబాటులో ఉంటాయని విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి.సజన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయలపై 50 శాతం వడ్డీ రాయితీ, 2025–26 సంవత్సరానికి ఇంటి పన్ను ఖాళీ స్థలాల పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ ఇస్తున్నందున పండుగ రోజుల్లో కూడా ప్రజలు పన్నులను చెల్లింపు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. నగర పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు, 286 సచివాలయాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది ఉదయం అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆన్లైన్లో ఈ వెబ్సైట్ www.cdma.gov.in ద్వారా చెల్లింపులు చేయొచ్చని, పురమిత్ర యాప్ ద్వారా కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈఅవకాశం ఈనెల 30వ తేదీ వరకే ఉంటుందని తెలిపారు.

బిసిల ఆర్థిక చేయూతకు ప్రభుత్వం కృషి

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : వెనుకబడిన వర్గాల ఆర్థిక స్వాలంబనకై ప్రభుత్వం కల్పిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో లబ్దిదారులకు ఆటోలను, ఆర్థిక సహయపు చెక్కులను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ పంపిణీ చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ప్రజల ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. బిసి కార్పోరేషన్, కాపు కార్పోరేషన్, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల లబ్దిదారులకు సబ్సిడీపై ఋణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 400 మంది లబ్దిదారులకు 8 కోట్ల 5లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఇందులో బిసి కార్పోరేషన్ ద్వారా 200 మంది లబ్దిదారులకు 2 కోట్ల 2 లక్షల రూపాయలు సబ్సిడీని మంజూరు చేసి మరో 2 కోట్ల2 లక్షల బ్యాంకు ఋణాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. కాపు కార్పోరేషన్ ద్వారా చంద్రన్న స్వయం ఉపాధి పథకం క్రింద 150 మంది లబ్దిదారులకు 1 కోటి 50 లక్షల రూపాయలు సబ్సిడీని మంజూరు చేసి మరో 1కోటి 50 లక్షలు బ్యాంకు ఋణాలను అందజేసామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకం లబ్దిదారులు 50 మందికి 50 లక్షల రూపాయలు సబ్సిడీ కింద మరో 50 లక్షల రూపాయల బ్యాంకు ఋణాలను అందజేయడం జరిగిందన్నారు. వెనుకబడిన వర్గాల వారు స్వయం ఉపాధి పథకాలను చేపట్టేందుకు ముందుకు వస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీని మంజూరు చేసి బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. లబ్దిదారులు ఆటోలు, చిరు వ్యాపారాలు, జనరిక్ మెడికల్ షాపులు నిర్వహించుకునేందుకు వెనుకబడిన సంక్షేమ శాఖ ద్వారా ఆధ్వర్యంలో ఋణాలను మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని ఆర్థిక స్వాలంబన పొందాలన్నారు. బలహీన వర్గాల జనాభాకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. సమాజంలో జీరో పావర్టీని సాధించడానికి కషి చేస్తున్నామన్నారు. ప్రజలలో దాన స్ఫూర్తిని వినియోగించుకుని ప్రభుత్వం, ప్రైవేట్, పబ్లిక్, పీపుల్స్ భాగస్వామ్యంతో పి4 విధానం ద్వారా రాబోయే 5 సంవత్సరాలలో పేదరికాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి యం. లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరరెడ్డి, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి. కె. లక్ష్మీదేవమ్మ, సహాయ సంక్షేమ అధికారి పి. శ్రీనివాసరావు, బిసి కార్పోరేషన్ ఏఇవో కె. రాజేంద్రబాబు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రజనీకుమారి, హేమ ప్రియ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణపై అవగాహన అవసరం

ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ, ఎంఎల్ఎ గద్దె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గర్భధారణ, ప్రసవం, ప్రసవానంతర కాలంలో మహిళలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ విధానాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని వాటిని తల్లులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ , శాసనసభ్యులు గద్దె రామమోహన్‌రావు అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4 వ డివిజన్‌లో జాతీయ సురక్షిత మాతత్వ దినోత్సవ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామమోహన్‌రావు హజరై ర్యాలీని ప్రారంభించి నర్సింగ్ విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో వివాహం అనంతరం త్వరలో కాబోయే తల్లులకు సాధారణ డెలివరి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారన్నారు. సమయానికి వైద్య పరీక్షలు, వ్యాయాయం, తీసుకోవాల్సిన పౌష్టికాహారం పై అవగాహనకు ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. 2003వ సంవత్సరం నుంచి ప్రతి ఏడాది జాతీయ సురక్షిత మాతత్వ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రసవ సమయంలో తల్లి బిడ్డ మరణించరాదన్నారు. వివాహం అయిన ప్రతి ఒక్కరికి తల్లి అయ్యే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సురక్షితమైన సాధారణ డెలివరీతో ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆకాక్షించారు. శాసన సభ్యులు గద్దె రామమోహన్‌రావు మాట్లాడుతూ ప్రతి తల్లిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రభుత్వం ప్రతి తల్లికి సురక్షితమైన ప్రసవం జరగడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. యం.సుహాసిని, పాత ప్రభుత్వ ఆసుపత్రి ఆర్‌ఎంఓ డా. శోభ, సిడిపిఓ యం. మంగమ్మ , వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డా. ఉషారాణి, డా. మోతి బాబు డా. నవీన్, డా. పద్మావతి, డా. శ్రావణి నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర పెంపుపై నిరసనలు



బందరులో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: పెరిగిన వంట గ్యాస్ ధరలు పేదల పాలిట భారంగా మారాయని, కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని మహిళలు సైతం ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. మచిలీపట్నం జలాల్‌పేటలో శుక్రవారం సిపిఎం శాఖ కార్యదర్శి తమ్ము చాందిని దుర్గ నేతృత్వంలో మహిళలు గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రమణ్యం మాట్లాడుతూ పేదల దగ్గర నుంచి వసూలు చేసిన పన్నులు ప్రజల సంక్షేమానికి వినియోగించాల్సిన ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వనరులను పెట్టుబడిదారులకు దోచిపెట్టే విధంగా పని చేస్తున్నయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల కనుసన్నల్లో పనిచేస్తూ కార్పొరేట్ శక్తులు చేతుల్లో కీలుబొమ్మగా మారిందన్నారు. లక్షల కోట్ల రుణాలు కార్పొరేట్లకు మాఫీ చేస్తూ సామాన్య ప్రజల దగ్గర నుంచి నిత్యావసరాల ధరలు పెంచేసి, గ్యాస్ ధరలు పెంచేసి, పెట్రోల్ డీజిల్ ధరల పెంచేసి ముక్కుపిండి వసూలు చేస్తుందన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చీకటి రాజేష్ మాట్లాడుతూ మహిళలు సంఘటితమై ఉద్యమం బాట పడితే ప్రభుత్వాలు దిగిరాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు చిరువోలు జయరావు తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై పెంచిన 50 రూపాయలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఒ.గంగాధర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ధరలు అదుపు చేస్తామని చెప్పిన హామీలను తుంగలో తొక్కి గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచడానికి సిద్ధమైందనానరు. ఈ కార్యక్రమంలో భీమేశ్వరరావు, ఎం.విల్సన్, వేము పెదబాబు, రాజు, బడే కేశవరావు, రామ్మోహనరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** గుడివాడ పట్టణం శ్రీకాళహస్తి కాలనీలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ ధరలు పెంచడం వల్ల మధ్యతరగతి పేద వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి లేక కూడా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి పెంచిన గ్యాస్ ధరలు తగ్గించేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేపాని కొండ, టి లక్ష్మి, ఎం వెంకటరమణ, ఎండి ఆశా బేగం, మాదాసు ఉషారాణి, వాసా కుసుమ, మాల మంగమ్మ, పార్వతి, నాగలక్ష్మి, నూరు ఉన్నిసా, రైమాన్ తదితరులు పాల్గొన్నారు.



పామర్రులో...



గుడివాడలో...



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అవనిగడ్డ: గుంటూరు నేషనల్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో అమరావతిలో చిత్రలేఖనం, చేతిరాత పోటీలు నిర్వహించగా చిత్రలేఖనం పోటీలలో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్ తెలిపారు. శుక్రవారం పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఆరవ తరగతి చదువుతున్న కె కాశి ఉదయ్ ఏడవ తరగతి చదువుతున్న పి బేబీ సరోజినీ ఎనిమిదో తరగతి చదువుతున్న ఎం జనని ఈ పోటీలలో మొదటి బహుమతులు సాధించగా వీరికి పాఠశాల హెచ్ఎం తో పాటు పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఎం మణి బాబు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ మాస్టర్ సిహెచ్ వినుకొండయ్య పి ఆంజనేయ దాసులు విద్యార్థులకు తర్ఫీది ఇచ్చి ప్రోత్సహించనందుకు అభినందించారు.


సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి వరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. బాపులపాడు గ్రామానికి చెందిన కొసరాజు విజయదుర్గకు రూ.70 వేలు, విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన మేకల కరుణ బాబుకు రూ.4 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధినుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డ వెంకట్రావు రోగుల కుటుంబ సభ్యులకి అందజేశారు.



జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఈ నెల 17న అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళాను నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జాబ్ మేళా పోస్టర్లను బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నైపుణ్యాభివద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాబ్ మేళాకు హెటీరోల్ ల్యాబ్స్ లిమిటెడ్ ఎన్నో వ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వై ఎస్ కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ బజాజ్ పి న్ సర్వే కేఎల్ గ్రూప్ సుదీర్ టెంపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేటీఎం వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర ప్రముఖ కంపెనీల వారు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ జాబ్‌మేళాను ఉపాధి అధికారి డిసిగ్నేటెడ్ ఆఫీసర్ డివిట్టర్ బాబు ఏపీఎస్ ఎస్‌డిసి సంస్థ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డాక్టర్ పి సురేష్‌కుమార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి పర్యవేక్షణలో నిర్వహిస్తారని ఈ ఉద్యోగాలకు టెన్త్ ఇంటర్ డిగ్రీ పీజీ పూర్తి చేసిన 19 నుండి 30 సంవత్సరాల లోపు యువతీ యువకులు అర్హులని తెలిపారు ఎంపికైన వారికి ఆసక్తికరమైన వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ స్కిల్ హబ్ కోఆర్డినేటర్లు జి పథ్వీజ ఆర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న మండలి బుద్ధప్రసాద్



మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు ఉయ్యూరు విద్యుత్ శాఖ ఈఈ డి కృష్ణనాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 28 విజిలెన్స్ బృందాలతో 2,108 సర్వీసులు తనిఖీ చేసి 205 సర్వీస్‌లకు రూ.5 లక్షల వరకు అదనపు లోడు చార్జీలను విధించినట్లు తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ డిఈఈ ఎన్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, చల్లపల్లి ఈఈ పులి శివ నాగేశ్వరరావు, ఉయ్యూరు డిఈఈ హేమకుమార్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ

శరవేగంగా జరుగుతున్న అవనిగడ్డ కోడూరు రహదారి పనులను ఆర్అండ్‌బి డీఈఈ రమేష్‌తో కలిసి పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ పరిశీలించారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా ఉన్న అవనిగడ్డ కోడూరు రహదారి పనుల కోసం కృషిచేసిన ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయిముల్లాను కలసి కృతజ్ఞతలు తెలిపినట్లు శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్భంగా శుక్రవారం డి ఈ రమేష్ తో కలిసి మాచవరం గ్రామం వద్ద పనుల నాణ్యతను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రహదారి పనులు నాణ్యతతో రాజీ పడకుండా నిర్మించాలని డిఇ రమేష్‌ను కోరారు.

బిడ్డకు తల్లి పాలే ఆరోగ్యకరం

ప్రజాశక్తి-మొవ్వ: బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె ఎస్ కళ్యాణి తల్లులకు సూచించారు. ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జరిగే పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెదపూడి-2, కొండవరం అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారంపై తల్లులకు గర్భిణీ స్త్రీలకు సూపర్వైజర్ కళ్యాణి అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన దగ్గర నుండి తల్లిపాలు ఇవ్వాలని సకాలంలో బిడ్డకు వ్యాక్సిన్ వేయించాలని గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకుని తద్వారా అందించే పౌష్టికాహారం సద్వినియోగపరుచుకోవాలని కళ్యాణి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎం జ్యోతి, జె జిందుదుర్గ పాల్గొన్నారు. **గన్నవరం:** రోజూ క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డలకు ఆరోగ్యం బాగుంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ పద్మావతి అన్నారు. శుక్రవారం గన్నవరం దళితవాడలో పౌష్టికాహార మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. పద్మావతి మాట్లాడుతూ గర్భవతులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. మనకు అందుబాటులో ఉన్న తోటకూర, పాలకూర, మునగాకు,రాగి జావ విధిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో విమలమ్మ, వరలక్ష్మి పెర్ని పాల్గొన్నారు.



మొవ్వలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

శ్రీ రంగమ్మ పేరంటాలమ్మ మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని తేలప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ రంగమ్మ పేరంటాలు మహెూత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు ఆలయ కమిటీ జక్కా సోదరులు జక్కా చంద్రశేఖర్, జక్కా ఉదయ్, జక్కా రమేష్ లు తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ జక్కా వారి ఇంటి ఆడపడుచు అయిన శ్రీ రంగమ్మ పేరంటాలు మహోత్సవాలు ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ ఏడాది కూడా అమ్మవారి మహెూత్సవాలు వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేసినట్లు తెలిపారు, కొద్దిరోజులుగా శ్రీ రంగమ్మ పేరంటాల అమ్మవారు తేలప్రోలు, సీతారాంపురం గ్రామపురవీధుల్లో ఊరేగింపు ఉత్సాహంగా కొనసాగుతుందన్నారు, అమ్మవారి ఊరేగింపులో రెండు గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగిస్తారని పేర్కొన్నారు, శుక్రవారం రాత్రి తెల్లవారుజామున రంగమ్మ పేరంటాలు ఆలయ ప్రవేశం చేస్తుందని వివరించారు. అమ్మవారు ఆలయ ప్రవేశం జరిగిన తర్వాత అంక గొడారి వేయడం జరుగుతుందని అనంతరం శనివారం తెల్లవారుజాము నుండి మూడు రోజులపాటు అమ్మవారి మహెూత్సవాలు జరుగుతాయి అన్నారు ఈ మహోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా యాత్రికులు తరలివస్తారని అమ్మవారికి తమ మొక్కు బడులను సమర్పించుకుంటారు అని మూడు రోజులు పాటు జరిగే రంగమ్మ పేరంటాలు అమ్మవారి మహెూత్సవాలు ఘనంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.



ఎపి జెన్కో ఉద్యోగుల చేయూత



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, ఏపీ జెన్కో జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్) ఉప్పాల శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలకష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు హరి, శ్రీధర్, రంగారావు, క్రాంతి, రిటైర్డ్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ పార్ధసారధి, తదితరులు సహాయంతో డాక్టర్ ప్రియదర్శిని, కాంపౌండర్ శ్యామలకు శుక్రవారం కొండపల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాలయానికి మందులు పెట్టుకోవడానికి ర్యాక్, రోగులు కూర్చోవడానికి కుర్చీలు అందజేశారు.



గ్యాస్ ధరపై నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, స్థానికులు

గ్యాస్ ధర తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో కొత్తూరు సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పి.ఆనందరావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే అనేకసార్లు గ్యాస్‌ధరలను పెంచిందని మళ్లీ ఇప్పుడు బండకు 50 రూపాయలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. పెంచిన గ్యాస్ ధర తగ్గించకపోతే ప్రజా పోరాటాల ద్వారా ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి.గోపి, కోలా నరసింహారావు, మరియమ్మ, పి.ఎలిజిబెత్ రాణి, ఎస్.మోహన్‌రావు, మేకల సుమలత, జల్దీ మార్తమ్మ, సోమా కల్పనాదేవి, మేకల స్వరాజ్యం పాల్గొన్నారు.

ఎన్‌ఎంయు డిపో వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో రోజు భోజన విరామం సమయంలో డిపో గేట్ వద్ద గేట్ మీటింగ్, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిసిఎస్‌ఎమ్‌సి బోర్డ్ మెంబర్ ఎన్.అనంత రాములు మాట్లాడుతూ ఎమ్‌డికి 01/2019 సర్క్యూలర్ వినతిపత్రం ద్వారా తెలియచేసినా సర్క్యులర్‌ని అమలుచేయడంలో జాప్యం సరికాదన్నారు. అక్రమ సస్పెన్సెన్స్ అక్రమ రిమూవల్స్ ఆపాలని గత 4 సంవత్సరాలుగా నిలిచిపోయిన ప్రమోషన్స్‌ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిపో అధ్యక్షులు బి.వి ఆంజనేయులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు సమస్యల గురించి మాట్లాడుతూ ఉద్యోగుల భద్రతా సర్క్యులర్ 1/2019 ను, ఆర్టీసీలో ఉన్న పాత వైద్య విధానం అమలు చేయాలని కోరారు. రీజినల్ నాయకులు వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ డిపో గ్యారేజ్ సమస్యల గురించి ప్రస్తావించారు. వినతిపత్రంలో ప్రస్తావించిన సమస్యలు పరిష్కారం కాని పక్షంలో రాష్ట్ర కమిటీ ఇచ్చే తదుపరి కార్యాచరణకు ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్యారేజ్ కార్యదర్శి వి.కె.రావు, మాట్లాడుతూ సరిపడా సిబ్బంది మెకానిక్‌లు లేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు, డిపో కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

సానుకూల దృక్పథంతో సత్ఫలితాలు : ఎస్‌బిఐ డిజిఎం సింగ్

పిబి సిద్ధార్థలో బిబిఎ మాగ్నోవా సందడి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రతి ఒక్కరూ జీవితంలో రాణించాలంటే సానుకూల దృక్పథం కలిగి ఉండాలని, మానసిక సంసిద్ధతతోనే మెరుగైన ఫలితాలు సాధ్యమని భారతీయ స్టేట్ బ్యాంక్ విజయవాడ డిప్యూటీ జనరల్ మేనేజర్ మనీష్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించిన మాగ్నోవా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డా.మేకా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి దశలోనూ విభిన్నంగా ఆలోచించాలని, నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. బి.బి.ఎ. విభాగాధిపతి, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల మాట్లాడుతూ యువత పోటీతత్వం పెంచుకోవాలని, పరిశ్రమ అవసరాలకు తగిన సాంకేతిక నైపుణ్యాలతోపాటు జీవన నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. ప్రపంచం అనిశ్చితంగా ఉందని, విద్యార్థులు భారతీయ సంస్థలపై దృష్టి పెట్టాలని 2047 వికసిత భారత్ కల సాకారమయ్యేందుకు ఎవరికి వారే



మాట్లాడుతున్న మనీష్ కుమార్ సింగ్

ఎదగాలన్నారు. సమయం వృథాచేసే మొబైళ్ళ వినియోగాన్ని తగ్గించి సృజనపై దృష్టి నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వేమూరి బాబూరావు, బిబిఎ ఉప విభాగాధిపతి కె.వి.రమేష్ చంద్ర, అధ్యాపకులు డా.కె.శ్రీనివాసులు, కె.విజయ్, పి.కిశోర్, బి.శాలిని పాల్గొన్నారు. వివిధ కళాశాలల విద్యార్థులు పలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటుకున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆర్డీవో మాధవి అధికారులను ఆదేశించారు. మండలంలోని అక్కపాలెం మునుకుల్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆమె సందర్శించి రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. తుపాను హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో రైతులు హడావిడిగా ధాన్యాన్ని తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాల్లోని అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం



ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ మాధవి

వారి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిబ్బందికి తెలిపారు. అంతకు ముందు ఆమె అక్కపాలెంలో భూముల రీ సర్వే ప్రాజెక్టును ప్రారంభించారు.

నిందితులకు బెయిల్ మంజూరు

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు లో గత నెల 18వ తేదీన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి తిరుణాల్లో భాగంగా పోలీసులు పై రాళ్ల దాడి చేసిన కేసులో నిందితులైన పదిమందికి నందిగామ డిస్టిక్ మెజిస్ట్రేట్ కోర్ట్ వారు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినట్లు పెనుగంచిప్రోలు పోలీసు వారు తెలిపారు. రాళ్ల దాడిలో ముగ్గురు పోలీసులకు గాయాలైన విషయం తెలిసిందే. దానిలో భాగంగా 16 మంది నిందితులపై కేసు నమోదు చేసి ఈనెల 19 న రిమాండ్‌కు తరలించారు. వారంతా మచిలీపట్నం జైల్ లో రిమాండ్ లో ఉన్నారు. బెయిల్ మంజూరైన వారిలో అజయ్ కుమార్, శ్రీహరి శివరాం బొట్ల నాగ వెంకటేష్, చేని మహేష్, పసుపులేటి మహేష్ కుమార్, ధారా గౌతం, సందీప్ పవన్ కుమార్, దాసరి నాగబాబు, కాకాని సంజయ్, ఎస్కే మస్తాన్వలి ఉన్నారని తెలిపారు.

ల్యాప్‌టాప్ అందజేత

ప్రజాశక్తి - చందర్లపాడు : రత్న అనే విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేందుకు లాప్‌టాప్‌ను నాయకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన మార్కపూడి ఏసుబాబుకు ముగ్గురు ఆడపిల్లలున్నారు. తాపీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఏసుబాబు పెద్ద కుమార్తె రత్న విజయవాడ కాలేజీలో బీటెక్ చదువుతుండగా ఉన్నత చదువుల కోసం వాసిరెడ్డి ప్రసాద్, గుత్తికొండ రాంబాబు సహకారంతో ఏపీ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సహకారంతో ల్యాప్‌టాప్‌ను నందిగామలో బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థినికి సూచించారు.

ముఠా వర్కర్ శ్రీనుకు నివాళి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి హెచ్‌పి గ్యాస్ ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యుడు తుపాకుల చిన్న శ్రీను చిత్రపటానికి శుక్రవారం యూనియన్ నాయకులు నివాళులర్పించారు. ఈనెల 6న శ్రీను మృతిచెందిన విషయం తెలిసిందే. శ్రీను చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీను చురుకుగా యూనియన్ కార్యక్రమాల్లో ఉండేవాడన్నారు. శ్రీను అకాల మరణం అత్యంత బాధాకరమన్నారు. శ్రీను కుటుంబానికి సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి హెచ్‌పి గ్యాస్ ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు గోపి కృష్ణ, సూరిబాబు, ప్రసాద్, డ్రైవర్స్ యూనియన్ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం

విజయవాడ రూరల్ : అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం మండలంలోని నున్నలో జరిగింది. రైతు సంఘ నాయకులు గుంటక సత్యనారాయణరెడ్డి (సీ) సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. రిటైర్డ్ లెక్చరర్ ప్రభాకర్ రెడ్డి రైతుసంఘ ఆవిర్భావం, రైతుల సంఘటిత పోరాటాల గురించి సంక్షిప్తంగా వివరించారు. కార్యక్రమంలో జి.చినవెంకటరెడ్డి, పోలారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జి.వి.రంగారెడ్డి, ఢిల్లీ వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, రైతులు పోలారెడ్డి నాగేశ్వరరెడ్డి, భీమవరపు లవారెడ్డి, బొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి, గుంటక లక్ష్మారెడ్డి, గుంటక సాంబిరెడ్డి (చెట్టుకింద), జి.హనుమాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతు ఉత్పత్తులకు గిట్టిబాటు ధరలు కల్పించాలని, డా. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలుజేయాలని నినదించారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలం కేంద్రంలో ఆల్ ఇండియా రైతు సంఘం జెండావిష్కరణ ఉయ్యూరు కృష్ణారెడ్డి చే జరిగింది. దేశంలో రైతుల కోసం 90 సంవత్సరాల క్రితం ఏర్పాటు అయిన ఆల్ ఇండియా రైతు సంఘం చరిత్ర ఎంతో ఘనమైనదని రైతు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతేరాజు అన్న ఈ దేశంలో నేడు ఆ పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ వ్యతిరేక విధానాల చట్టాలను ఎదుర్కోవటంలో రైతు సంఘం విజయం సాధించిందనీ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో రైతు సంఘం పాత్ర ఘనమైనదని తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పిరెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, బాబు, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను నాయకలు పంది సుబ్బారావు ఎగురవేశారు చేశారు. సంఘం సీనియర్ నాయకులు ఎస్.రామకృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేకమైన చట్టాలను తిప్పి కొట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్లమిరెడ్డి, పి.ఆనందరావు, ఎస్.మోహన్‌రావు, తుళ్లూరు లక్ష్మయ్య, బి.శ్రీనివాసరావు, డి. లక్ష్మా రెడ్డి జెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **గంపలగూడెం :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, రైతు పక్షాన అనేక పోరాటాలు చేసి ఫలితాలు సాధించిన ఘనత రైతు సంఘాలకు ఉందని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతు సంఘం కార్యాలయం వద్ద పార్టీ జెండాను సీనియర్ నాయకులు దివ్వెల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు వీరారెడ్డి, గువ్వల సీతారామిరెడ్డి పాల్గొన్నారు.



విజయవాడ రూరల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎ.కొండూరులో...





గంపలగూడెంలో...

రెడ్డిగూడెంలో...



వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకునే వరకు పోరాటం తీవ్రతరం చేస్తామని బీసీ సంఘం అధ్యక్షులు సొంటి నాగరాజు పేర్కొన్నారు. సవరణ బిల్లుకు వ్యతిరేకంగా విజయవాడ నుంచి బయలుదేరిన ర్యాలీ శుక్రవారం సాయంత్రం మచిలీపట్నం కోనేరు సెంటర్‌కు చేరుకుంది. గతంలో రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా వెనక్కి తీసుకుందో ఈ సవరణ బిల్లు కూడా వెనక్కి తీసుకునే వరకు మైనారిటీలంతా ఏకమై పోరాడాలన్నారు. బిసి సంఘం మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహమ్మద్ ఇబ్రహీం ఇలియాస్ ఆసిఫ్ పాషా మాట్లాడుతూ ఈ సవరణ బిల్లుతో ముస్లింల హక్కులను ప్రభుత్వం కాలరాయడానికి సిద్ధపడిందన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై ముస్లిం యువకులు, పెద్దలు ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లి వినతిపత్రం సమర్పించారు. **గూడూరు:** వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ముస్లింలు చేపట్టిన పాదయాత్ర గూడూరు చేరుకుంది. గురువారం విజయవాడ ఆటోనగర్ బస్ టెర్మినల్ సమీపంలోని సిద్ధిఖియా షాది ఖానా నుండి మచిలీపట్నం వరకు మహా పాదయాత్రకు చుట్టారు. తొలి రోజు ఉయ్యూరు వరకు సాగిన పాదయాత్ర రెండో రోజు శుక్రవారం పామర్రు, నిడుమోలు గ్రామాల మీదుగా గూడూరు జామియా మసీదుకు చేరుకుంది. ఈ సందర్భంగా గూడూరు జామియా మసీదు కమిటీ ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా మసీదు కమిటీ కార్యదర్శి ఎం ఎ సలీం మాట్లాడుతూ ముస్లిం సమాజానికి తీరని అన్యాయం చేసే వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ పాదయాత్ర చేపట్టడం అభినందనీయం అన్నారు. పాదయాత్రకు మద్దతు ప్రకటించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ సంఘాలకు కతజ్ఞతలు తెలిపారు.అనంతరం పాదయాత్ర మచిలీపట్నం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగింది.



బందరుకు చేరుకున్న ర్యాలీ


మాట్లాడుతున్న కెవి గోపాలరావు

24న భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ధర్నా

పామర్రు: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు కోరారు. పామర్రు సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల నియోజకవర్గ స్థాయి నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి గోపాలరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినప్పటికీ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం ఒక రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడే కేశవరావు, రామ్మోహన్రావు, విల్సన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాన్‌బెన్నీ

ప్రవీణ్ మృతిపై విచారించాలి

ప్రజాశక్తి-గుడివాడ : ఇటీవల మృతిచెందిన పగడాల ప్రవీణ్ మృతిపై విచారణ జరిపించాలని పాస్టర్ల అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగం జాన్‌బెన్నీ కోరారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడుతూ ఇటీవల రాజమండ్రిలో జరిగిన సంఘటన ప్రవీణ్ మరణం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రైస్తవులకు చాలా బాధను కలిగించిందన్నారు. పార్టీలకు అతీతంగా దీనిపై దర్యాప్తు జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిసీసీ అడ్వైజర్ కపాకర్, అఖిల భారత మాల సంఘాల జేఏసీ గౌరవాధ్యక్షులు పొంగులేటి జయరాజు, తంటేపూడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి అని ఈ సందర్భంగా కూలీలకు ఏ రకమైన వడదెబ్బ తగలకుండా పని ప్రదేశాలలో తగు జాగ్రత్తలు పాటించే దానిలో భాగంగా మండలంలో 110 పనులు ఎఫ్ ఎ లో వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయి అని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఎన్ని రకాల పనులు జరుగుతున్నాయి అని అడుగగా 110 రకాల పనులకు గాను 3400 మంది కూలీలు పనుల్లో పాల్గొంటున్నట్లు వివరించారు.

గణపతిరావుకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం: ఉగాది కళా రత్న హంస పురస్కారం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా తీసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ తెలుగు ఉపాధ్యాయులు దామోదర గణపతిరావు అభినందన కార్యక్రమం శుక్రవారం గన్నవరం బాలుర హైస్కూల్లో జరిగింది. ఆయన్ను గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, తెలుగు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఆమె మాట్లాడుతూ అనేక అవార్డులు పొందిన జానపద గాయకుడు గన్నవరం నియోజకవర్గంలో నివాసము ఉండటం చాలా ఆనందమని చెప్పారు. జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి మాట్లాడుతూ జానపదం ప్రజాపదమని జానపదాల ద్వారా భాష బతుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం రాజబాబు, గొల్లనపల్లి హై స్కూల్ హెచ్ఎం కొల్లి జగదీశ్వరరావు, పెద్దలు శ్రీపతి రాంగోపాల్, టిఎస్ఆర్ కె ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు వెంకట రవిబాబు పాల్గొన్నారు.


గణపతిరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: శబరిమల అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ సందర్భంగా శబరి గిరిశ భక్త బందం, తత్వ శ్రీ అయ్యప్ప భక్త బృందం వారిచే చల్లపల్లి ప్రధాన సెంటర్లో శుక్రవారం ప్రజలకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. శ్రీను మోటార్స్ ఆవరణలో తాడువాయి శ్యాం కుమార్ అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం వందలాది మందికి పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. దాసరి శివప్రసాద్, తుమ్మల వెంకటేశ్వరావు తదితరులు సేవలు అందించారు.



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

విద్యుత్ లైన్ల మరమ్మతులు జరుగుతున్న కారణంగా శనివారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు మచిలీపట్నంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని విద్యుత్ అధికారి జి.గోవిందరావు తెలిపారు. ఈడేపల్లి, బస్టాండ్ వెనుక ఏరియా, రుస్తుం బాధ, చమ్మనగిరిపేట, బలరామునిపేట, కుమ్మరిగూడెం, మూడు స్తంభాల సెంటర్, వర్రెగూడెం, దేశాయిపేట, చింత చెట్టు సెంటర్, బందరు కోట ఏరియాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాలల అభివృద్ధితో బంగారు భవిష్యత్తు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టిందని, ఆ దిశగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు.పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చర్చలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో ఆయన జిల్లాలోని ఎంఈఓలు, అంగన్వాడి సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రస్తుత పాఠశాలల స్థితిగతులను ఆయన మండలాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే ప్రధాన ధ్యేయంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, అదేవిధంగా ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అంగన్వాడీలలో చదువుకుంటున్న పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒకటవ తరగతికి అడ్మిషన్ పొందే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతికి వెళ్లే విద్యార్థులను సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు.

విలేజ్ క్లినిక్ సందర్శన

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఉంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముక్కపాడు విలేజ్ హెల్త్ క్లినిక్ ను (నేషనల్ ఎక్యూరెన్స్ క్వాలిటీ కంట్రోల్) ఎంక్వస్ టీం సందర్శించింది. హెల్త్ క్లినిక్ పరిధిలో జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించింది. ఈ సందర్భంగా టీం కోఆర్డినేటర్ డాక్టర్ చైతన్య మాట్లాడుతూ విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు వల్ల గ్రామంలో ఉన్న వారు పిహెచ్‌సి వరకు వెళ్లకుండా అన్ని రకాల వైద్య సదుపాయం ఇక్కడ దొరుకుతుందన్నారు. అందుకే విలేజ్ హెల్త్ క్లినిక్‌ల అభివృద్ధి కోసం నూతన భవనాలు నిర్మించడంతో పాటు తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి, కావలసిన మందులు పరికరాలను ఏర్పాటు చేయడం కోసం సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు డాక్టర్ సంధ్య, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ వాణి, హెల్త్ సూపర్వైజర్ రాజు పాల్గొన్నారు.



దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందులు

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి విజయవాడ ప్రధాన రహదారి వెంబడి కూల్ డ్రింక్స్ కంపెనీ సమీపంలో మురుగుబోదె నుండి దుర్వాసన వెదజల్లటం వల్ల ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు మండల అధికారి మహమ్మద్ కరీముల్లా అన్నారు. శుక్రవారం ఆ ప్రాంతాన్ని కూల్ డ్రింక్ సేల్స్ మేనేజర్ మోటుపల్లి వెంకటేశ్వర తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూల్ డ్రింక్ కంపెనీ నుండి వెలువడే కెమికల్స్ వల్లే దుర్వాసన వస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారన్నారు. సేల్స్ మేనేజర్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ మా కంపెనీలో సోడా మాత్రమే తయారు చేస్తామని, కెమికల్స్ విడుదల చేయమని వివరించారు. కూల్ డ్రింక్స్ చిత్తూర్ నుంచి దిగుమతి చేసుకొని మార్కెటింగ్ చేస్తామని వివరించారు. అందువల్ల కెమికల్స్ విడుదల చేసే అవకాశం లేదన్నారు. మురుగు బోదెలో చెత్తాచెదారంతో పాటు నీరు నిలవ ఉండటంతో దుర్వాసన వస్తుందని వివరించారు. మురుగు నుంచి వచ్చే దుర్వాసనకు తమ కంపెనీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. మురుగుబోదులో చెత్తాచెదారం వెంటనే తొలగించాలని సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా పాలకులను డిమాండ్ చేశారు.


మురుగుబోదెను చూపుతున్న నాయకులు

ఎదురుమొండిలో విక్కుర్తి పర్యటన

ప్రజాశక్తి-నాగాయలంక: మండల పరిధిలోని ఎదురుమొండి దీవి వాసుల కల నెరవేరబోతుందని పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. ఎదురుమొండి-ఏటిమోగ బ్రిడ్జి టెండర్ ఖరారైన నేపథ్యంలో శుక్రవారం ఎదురుమొండి దీవులలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియకు సహకరించిన ఆర్అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లా, ప్రభుత్వం కృషి ఎనలేనిదన్నారు. అలాగే నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా ఉన్న అవనిగడ్డ-కోడూరు ప్రధాన రహదారి పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. నాగాయలంక మండలంలోని గుల్లలమోదలో క్షిపణి కేంద్రం ఏర్పాటుకు ముందడుగు పడటం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యపడిందన్నారు. ప్రస్తుతం వెయ్యి కోట్ల రూపాయలతో మొదటి దశలో క్షిపణి కేంద్రం పనులు ప్రారంభమవుతాయన్నారు. 130 కోట్లతో టౌన్ షిప్ ఏర్పాటుకు ఇప్పటికే అవనిగడ్డలో సర్వే జరుగుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు తమ గ్రామాలలో గల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా, వాటిపై ఆయన సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, సర్పంచ్ కన్నా వెంకటేశ్వరరావు, వల్లభనేని నాగ బసవయ్య, వల్లభనేని లక్ష్మణరావు, సైకం లక్ష్మయ్య, సైకం ప్రకాశరావు, సైకం రెడ్డియ్య, పాపబత్తిన నారాయణ, పాపబత్తిన శ్రీరామచంద్రరావు, పాపబత్తిన నాగమల్లేశ్వరరావు, కన్నా మోహన్, కన్నా లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న విక్కుర్తి శ్రీనివాసరావు



పిచ్చి మొక్కలు, ముళ్ళకంపలు తొలగింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 6వ వార్డ్ టెలిఫోన్ కాలనీ ఏరియాలో ఖాళీ ప్రదేశాల్లో బాగా పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు పెరిగి పాములు, దోమలు వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ప్రజల నుండి తెలుసుకున్నారు. దీనితో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ శుక్రవారం జెసిబితో ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు, ముండ్ల కంపలను శానిటేరీ మేస్త్రి నాగరాజుతో కలిసి బాగు చేయించారు.

పలు సేవా కార్యక్రమాల్లో జయప్రద ఫౌండేషన్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 2018 సంవత్సరంలో జయప్రద ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలు మొదలుపెట్టిందని మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ అన్నారు జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్ఎల్ఎస్ కళ్యాణ మండపంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం లింగాల్లో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల మందికి సేవలందిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఫౌండేషన్ దత్తత గ్రామాలైన లింగాల, గంగవల్లి, పోచారం గ్రామాల్లో తరచుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తోందన్నారు. దత్తత గ్రామాల్లోని పేద విద్యార్థులకు స్కాలర్ షిప్పులు అందిస్తోందని, ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5వేలు తక్షణ సాయం అందిస్తోందని తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం, వెల్వడం, గణపవరం విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మైలవరం ఎగ్జిక్యూటివ్‌ఇంజినీరు గార్లపాటి రమేష్ బాబు, గణపవరం అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్.రామ్మోహన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు గణపవరం, వెల్వడం విద్యుత్ సబ్‌స్టేషన్, మైలవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. **గంపలగూడెం :** మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో నేడు (12వ తేదీ) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు గంపలగూడెం ఆ శాఖ ఎఇ కొమ్ము వాసు తెలిపారు. లైన్ల పునరుద్ధరణ నేపథ్యంలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి లోని మట్టి గోతులు కిల్లారోడ్డు బొమ్మల కాలనీ బాలకష్ణ థియేటర్ వెనక నేతాజీ నగర్ ఇందిరానగర్ చైతన్య నగర్ వడ్డే నగరం అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతులు నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు కరెంటు నిలిపి వేయబడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని అనారోగ్యంతో వైద్యం చేయించుకుని వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారికి రూ.21,60415 విలువ గల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ అందజేశారు. భీమవరం గ్రామంలోని పలువురికి రూ.225,647 లు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

తిరుమలగిరి ఆలయం ముస్తాబు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల స్వయం భూ వల్మికోద్భవ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పూర్తయ్యింది. పెండ్లి కుమారుని సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎంటిఎన్ వరప్రసాద్, ఆలయ చైర్మన్ కొమరగిరి రవి భరద్వాజ, రాంకో సిమెంట్ ప్లాంట్ హెడ్ ఆసీస్ కుమార్ శ్రీవాత్సవ, యస్విపి వర్కర్స్ యస్.వి.ఆర్.కె మూర్తిరావు, హెచ్ఆర్.మండా రామకృష్ణ సాయి, హెచ్ఒడిలు ఆలయ ప్రధాన అర్చకులు కురునగిరి రామకృష్ణమాచార్యులు, అర్చకులు, యాత్రికులు పాల్గొన్నారు. అనంతరం రాంకో సిమెంట్ యాజమాన్యం అన్నదానం కింద రూ.1.25 లక్షల విలువైన చెక్కును ఆలయ అధికారికి అందజేశారు.



మైలవరంలో ర్యాలీ


తిరువూరులో ర్యాలీ




విస్సన్నపేట తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు

ప్రజాశక్తి - మైలవరం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు పెద్ద ఎత్తున శుక్రవారం మైలవరంలో ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లుకు ఆమోదం పలికినందుకు నిరసనగా మైలవరం జండా చెట్టు వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేస్తూ వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లింలను అణగదొక్కాలని చూస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బిల్లును రద్దు చేయకపోతే ముస్లింస్ అందరూ ఐక్యంగా ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పార్టీలందరూ మద్దతును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. **తిరువూరు :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలో ముస్లింలు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండ్ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదగా తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసనగా ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. **విసన్నపేట::** విస్సన్నపేట స్థానిక ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విసన్నపేట స్థానిక మసీద్ దగ్గర నుండి నాలుగు రోడ్ల కోడలి వరకు భారీ ర్యాలీగా వచ్చి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పలువురు ముస్లిం పెద్దలు వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ ఇలాంటి సవరణలు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు ముస్లింలు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు. పలుచోట్ల జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి, విగ్రహాలకు పూల మాలలేసి నివాళులర్పించారు. పలు కార్యాల యాల్లో నివాళులల్పించారు.


విజయవాడలో నివాళులర్పించి మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి


వన్‌టౌన్‌లో బోయి సత్యబాబు, కోటేశ్వరరావు నివాళులు


కంచికచర్లలో


గంపలగూడెంలో...

ప్రజాశక్తి - విజయవాడ : మహాత్మ జ్యోతి రావు పూలే 198 వ జయంతి కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, ఎంఆర్పిఎస్ ఇతర ప్రజా సంఘాల నాయకులు కలసి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ పూలే మహానుభావుడికి నివాళులర్పించడం అంటే దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమానంగా ప్రకతి వనరులైన భూమి, సంపద, ప్రభుత్వంగా పరిశ్రమల్లో ఉద్యోగాలు సమంగా అందివ్వ గలిగినప్పుడే దేశంలో సమధర్మం పరిడవిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హోమియో డాక్టర్ విశ్వనాథం, శ్రీనివాస్ చక్రవర్తి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కత్తి ఏసు, కెవిపిఎస్ తూర్పుసిటీ నాయుకులు గుడిసె అమృతరావు, డి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **వన్ టౌన్ :** బీసీ హక్కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి కొత్తపేట బంగారు కొట్టు సెంటర్ లోని కార్యాలయం వద్ద జరిగింది. సంఘ నాయకులు రాయన చిన్ని, కోరగంజి రమణ, కొరికాని నాగు, హరి, కోళ్ల రజిని కుమార్, మాజీ కార్పొరేటర్ కోళ్ల సుధారాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్పొరేటర్ బోయి సత్యబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని కమల థియేటర్ సెంటర్‌లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి టిడిపి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, వైసిపి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు, బీసీ సంఘం, బిఎస్పి, ఆధ్వర్యంలో వేర్వేరుగా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **విస్సన్నపేట :** బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక రెడ్డిగూడెం రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెళ్లి మెర్సీ వనజాక్షి రాజేష్ గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు పాల్గొన్నారు. **మైలవరం :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి కార్యాలయం, వైసిపి కార్యాల యాల్లో నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు పూలే గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, వైసిపి, మహా సోషలిస్ట్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సత్యనారాయణ, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ ఆ పార్టీ నేతలతో కలిసి తన ఇంటి ఆవరణలో, టీడీపి కార్యాలయంలో రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స సర్టిఫికెట్ చైర్మన్ శావల దేవదత్తు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, నగర పంచాయతీ కార్యాలయంలో కమీషనర్ లోవరాజులు జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. **రెడ్డిగూడెం :** టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. వైసిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చాట్ల రాబర్ట్, కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ మైలమాల కాంతారావు, గుడిశ ప్రప్రభాక రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విద్యుత్ బి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ పాత గేటు వద్ద ఉన్న పూలే విగ్రహానికి ఎన్ టి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ టి నాగరాజు, శిక్షణ కేంద్రం చీఫ్ ఇంజనీర్ బి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఇంజినీర్లు, ప్రాంతీయ అధ్యక్షులు ఎం.బి.నారాయణరావు, ప్రాంతీయ కార్యదర్శి సింకా శ్రీహరి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, మాధవ, పుల్లారావు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి మైలవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కుంచం జయరాజు నివాళులర్పించారు. కొండపల్లి మున్సిపాలిటీ చెత్త సేకరణ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పూలే విగ్రహం వద్ద టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలో మహత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చీఫ్ ఇంజనీర్ టి.నాగరాజు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్స్ అధికారులు, ఫ్యాక్టరీ మేనేజర్ శేషాద్రి శేఖర్, ఎస్‌సి, అండ్ ఎస్.టి అసోసియేషన్ ప్రతినిధులు, బిసి అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, బాబూరావు, నారాయణరావు, మాధవరావు, శ్రీహరి, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు యూనియన్, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని సర్పంచ్ వేల్పుల సునీత అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల శుకూరవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటినికి సర్పంచ్ సునీథ పూలమాల వేసి నివాలులర్పించారు. **వత్సవాయి :** పెనుగంచిప్రోలు మండల కేంద్రంలోని తూర్పు బజార్ వద్ద మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి నిర్వహించారు. రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఎంపీపిల సంఘం అధ్యక్షులు, మండల ఎంపీపీ మార్కాపూడి గాంధీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** తోటమాలలో గల కెకెఆర్ వసతి గృహంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు,మోదుగు డేనియల్, లక్ష్మణరావు, ఎన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక విగ్రహాల సెంటర్‌లో వేడుకలు జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

జయంతి కార్యక్రమాల్లో వక్తలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థినులకు ఉద్బోధించారు. శుక్రవారం వలందపాలెంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పూలే ఒక పుస్తకం రాస్తున్నప్పుడు కుడి వైపు శరీరమంతా పక్షవాతం వచ్చి మధ్యలోనే పుస్తకం ఆపివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ సమయంలో ఆయన పట్టువదలక ఎడమ చేతితో పుస్తకం రాసి పూర్తి చేశారన్నారు. పట్టుదల, ఆలోచన, తపన ఉంటే ప్రయత్నం చేస్తే ఎంతటి పనైనా సాధించవచ్చని ఆయన నిరూపించారన్నారు. గతంలో అవకాశాలు లేవని నేడు ప్రభుత్వాలు ఉన్నత స్థాయి విద్యలు చదువుకునేందుకు, విదేశీ విద్యకు సహాయ సహకారాలు అందిస్తున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థినులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. పూలే స్వార్థంతో కాకుండా ఇతరుల కోసం పోరాడారని, సమాజంలో అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, ముఖ్యంగా చదువుకునేలా చేయాలని ఎంతగానో కషి చేశారన్నారు. ఆయన జీవితం నుంచి విలువలు, సుగుణాలను తెలుసుకొని స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి జి.రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఉషారాణి పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం రాకముందే సామాజిక సమస్యలపై తిరుగుబాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని, వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధనకు వారి అడుగుజాడల్లో నడవాలని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పిలుపునిచ్చారు. శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని వలందపాలెంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీసీ, కాపు కార్పొరేషన్ల ఆధ్వర్యంలో 400 మంది లబ్ధిదారులకు 8 కోట్ల రూపాయల వ్యయంతో యూనిట్లు నెలకొల్పుటకు మెగా బ్యాంకు చెక్కును ఆర్టీసీ చైర్మన్, జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. అలాగే ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 8 లక్షల రూపాయల వ్యయంతో హారిక, జ్యోతి శ్రీలక్ష్మి, శేషు కుమార్‌లకు జనరిక్ మందుల షాపులు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ సునీల్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, బీసీ సంక్షేమ అధికారి జి రమేష్, టిడబ్ల్యూ ఫణి ధూర్జటి, బీసీ కార్పొరేషన్ ఈడీ శంకర్రావు, ఆర్డిఓ స్వాతి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఆనంద కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు పాల్గొన్నారు.

సామాజిక తత్వవేత్తగా సమాజంలో అనేక మార్గాల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలేను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా పూలే చిత్రపటానికి ఎస్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి నాయుడు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. కులవ్యవస్థను నిర్మూలించేందుకు జ్యోతిరావు పూలే చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి, జి.కిషోర్ కుమార్ అన్నారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిఇయు నాయకులు జె. సుధాకర్, డి వాసు, ఎల్ రాజశేఖర్, ఏ. శ్రీనివాస్, వై. స్వామినాథ్, బండి శ్రీనివాస్, వేము కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మచిలీపట్నం అర్బన్: సత్యశోధకుడు మహాత్మ జ్యోతిబా పూలే అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖధికారి, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి పి.బి సాల్మన్ రాజు అన్నారు. స్థానిక లేడీయాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 180 సంవత్సరాల క్రితం బాలికల పాఠశాలని స్థాపించి పేద వారికీ ఉచిత విద్య అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ కళ్యాణి, ఇంగ్లీష్ అధ్యాపకులు విజయశ్రీ పాల్గొన్నారు.

గుడివాడ: ఆదర్శనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదిక టిడిపి కార్యాలయంలో రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సహాయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ పాల్గొన్నారు. బిసి చైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు వేముల బేబిరాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావు, కొలుసు రాజా పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మండలంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో విజయసారధి, కార్యదర్శి నరసింహారావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన డా బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ఉపకులపతి ఆచార్య కె రాంజీ పాల్గొన్నారు. డా.ఎం శ్రావణి ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య వైకె సుందర కృష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఆచార్య దిలీప్, సహాయ ఆచార్యులు డా ఎం బాబూరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ విద్యార్థులు 40 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. **గన్నవరం:** సమ సమాజ స్థాపనకు విద్య వ్యాప్తికి మహిళా సాధికారతకు తన జీవితం అంకితం చేసిన తొలి సమాజ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం బాపులపాడు మండలం రంగన గూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. **ఉంగుటూరు :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఇఓపిఆర్ డి వి ప్రకాష్‌నాథ్ పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎంఇఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **చల్లపల్లి:** స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రైతు సంఘం నేత హనుమానల సురేంద్రనాథ్ బెనర్జీ, చిన్నకల్వల్లి సర్పంచ్ గుత్తికొండ రామారావు నివాళులర్పించారు. విశ్రాంత ఈవోఆర్డి దాసి సీతారామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఓగిరాల నాగమల్లేశ్వరరావు, అడ్డాడ ప్రసాద్, నడకదుర్ లీల బ్రహ్మేంద్ర పాల్గొన్నారు. **మొవ్వ :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ కె మస్తాన్‌రావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జె విమాదేవి నివాళులు అర్పించారు. మొవ్వ బస్టాండ్ ప్రాంగణంలో గొరుపర్తి వెంకటరమణమూర్తియాదవ్, టిడిపి సీనియర్ నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు నివాళులు అర్పించారు. **అవనిగడ్డ:** ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం వంతెన సెంటర్‌లో యువ నాయకులు మండలి వెంకట్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి వెంకట్ రామ్ జనసేన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. వైసిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్‌బాబు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, వైస్ ఎంపీపీ పులిగడ్డ ఇచ్చేశ్వరరావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.





అవనిగడ్డలో...



గుడ్లవల్లేరులో...



నివాళులర్పిస్తున్న కలెక్టర్ బాలాజీ, ఆర్టిసి చైర్మన్ కొనకళ్ల



నివాళులర్పిస్తున్న ఎస్పి



కృష్ణా వర్సిటీలో రక్తదానం

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో శుక్రవారం పలు అభివద్ధి పనులను యార్లగడ్డ ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, గ్రామపంచాయతీ, మండల పరిషత్ నిధులు మొత్తం రూ. 1.80 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మించిన పాత గన్నవరంలోని శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి దేవాలయం బజార్ రోడ్, చెంచుల కాలనీ, వీనస్ రోడ్డు, మండల ఆఫీసు ప్రహారీ గోడ, శ్రీనగర్ కాలనీ రోడ్డులను ప్రారంభించిన యార్లగడ్డ రాయనగర్లో ఎన్టీఆర్ రోడ్డు లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

రోగికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని దక్షిణ చిరువాలంక గ్రామానికి చెందిన బచ్చు కుటుంబరావు గుండె వ్యాధితో బాధపడుతుండగా ఆయనకు హైదరాబాద్ నిమ్స్‌లో గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేయవలసి ఉంది. దీనితో ఈ విషయాన్ని బొండాడ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత డాక్టర్ బండాడ రాఘవేంద్రరావుకు తెలపడంతో ఆయన 25 వేల రూపాయలు శస్త్ర చికిత్స కోసం కుటుంబరావు భార్య మాధవి పేరు మీద అవనిగడ్డ ఇండియన్ బ్యాంక్ ఖాతాలో జమ చేశారు.

నేటి నుండి రబీ ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రబీ పంటకు సంబంధించి ధాన్యం సేకరణ నిమిత్తం జిల్లాలో శనివారం నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రైతులందరు తాము పండించిన ధాన్యమును సంబంధిత రైతు సేవ కేంద్రాల ద్వారా విక్రయించవల సిందిగా ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు.

పారదర్శక ఓటర్ల జాబితాకు సహకరించండి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిమ్ లు, అభ్యంతరాల పరిష్కారం, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పులు చేర్పులు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. గుడివాడ, మచిలీపట్నం గృహ సముదాయాలు అదేవిధంగా కరగ్రహారం లేఅవుట్లలోని గృహ సముదాయాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ లేఔట్లలోని గృహ సముదాయాలకు అవసరం మేరకు నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం ప్రతినిధి కొడాలి శర్మ కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జిటి) కు ఓటు హక్కు కల్పించే విధంగా చూడాలని కోరారు. టిడిపి ప్రతినిధి దిలీప్ కుమార్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలో ఒక వీధిలో ఉండే ఇంటి నంబర్ల ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలాగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పీవీ గజేంద్రరావు (బిజెపి), ఎస్.బాలాజీ (బీఎస్పీపి), మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఉత్తర, దక్షిణ తహసిల్దార్లు నాగభూషణం, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై పోరాటం : సూరగాని

ప్రజాశక్తి-గన్నవరం: రైతాంగ సమస్యలపై పోరాటం తప్పదని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు అన్నారు. ఏపీ రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గన్నవరంలో సంఘ జెండాను ఆవుటపల్లి సాంబయ్య ఆవిష్కరణ చేశారు. సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ పేద రైతులను భూమి నుంచి బయటకు పంపించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అనుమోలు వెంకటేశ్వరరావు, నక్కా రామారావు, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



'కోకో ముంజ్' ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గద్దె, తదితరులు

కొబ్బరి మార్కెట్ విస్తరణతో రైతుకు లాభం

'కోకో ముంజ్' ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గద్దె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కొబ్బరి మార్కెట్ విస్తరణతో రైతుకు లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు తెలిపారు. పటమట ఫన్‌టైమ్ రోడ్డులో ఏర్పాటు చేసిన మొట్టమొదటి కోకోనట్ కేఫ్ 'కోకో ముంజ్'ను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ కొబ్బరి సహజమైన ఉత్పత్తి అన్నారు. ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. కొబ్బరితో అనేక రకాల ఉత్పత్తులు తయారు చేయవచ్చన్నారు. ఇలాంటి కేఫ్‌లు ప్రోత్సహించడం ద్వారా రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మాజీ ఎంఎల్ఎ మంతెన రామరాజు మాట్లాడుతూ కొబ్బరి అంటే కేవలం వాటర్, జ్యూస్ మాత్రమే తెలుసన్నారు. కానీ ఇక్కడ కొబ్బరితో చేసినవి ఇరవై రకాల ఉన్నాయని తెలిపారు. కొబ్బరి ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయన్నారు. కొబ్బరికి మార్కెట్ పెంచితే రైతుకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ కుమార్వేల్ సుబ్రమణియన్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎన్.సుజాత, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి అధ్యక్షులు పొట్లూరి భాస్కర్‌రావు తదితరాలు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు వసతులు కల్పించాలి

విజయవాడ రూరల్ : మండలం పాతపాడు, మంగళాపురం, సీతారాంపురం గ్రామాల దగ్గర అడవిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ సమస్యలడిగి తెలుసుకున్నారు. దాదాపు పది కిలోమీటర్లు అడవి ప్రాంతంలోకి వెళ్లి ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. శుక్రవారం ఈ మేరకు పని ప్రదేశాన్ని సందర్శించి వ్యవసాయ కార్మికులతో మాట్లాడారు. దూరం వెళ్లి మండుటెండలో పనిచేసినా కార్మికులకు రోజు వారి కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు. దాదాపు రూ.200 లు మాత్రమే కూలి వేతనం అందుతుందని అన్నారు. వేసవికాలం కావడం వల్ల భూమి గడ్డపారలకు తెగకపోవడంతో ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం కూలి పడటం లేదన్నారు. ఉపాధి కూలీలు ఇంటికి వెళ్లేసరికి మిట్ట మధ్యాహ్నం అవుతుందని ఎండంత కార్మికుల మీదనే పోతుందని దీనివల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో కనీసం మంచినీళ్లు, మెడికల్ కిట్స్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి కొలతలతో సంబంధం లేకుండా కనీస రోజువారి వేతనం రూ.600 లు ఇచ్చి పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధి కూలీలతో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు పెద్ద ఎత్తున ఉపాధి మేట్లు, కార్మికులు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న కళ్యాణ్

శాప్ కార్యకలాపాలు మరింత విస్తృతం

చైర్మన్ అనిమిని రవినాయుడు -వేసవి శిబిరాల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ కార్యకలాపాలను మరితం విస్తృతం చేయాలని, క్రీడల అభివృద్ధే అజెండాగా అంకితభావంతో పనిచేయాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. విజయవాడలోని శాప్ కాన్ఫరెన్స్ హాలులో శాప్ అధికారులు క్రీడల అభివృద్ధి, సమ్మర్ క్యాంపుల నిర్వహణపై శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ క్రీడా సంఘాలను సమన్వయం చేసుకుని ఎపిలో పెద్ద ఎత్తున క్రీడాపోటీలను నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. స్పోర్ట్స్ ఫెడరేషన్లు నిర్వహించే క్రీడలను ఏపీలోనే నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. తద్వారా రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడాసౌకర్యాలు సమకూరుతాయన్నారు. క్రీడల నిర్వహణకు అనుగుణంగా ప్రభుత్వం తరుపున శాప్ అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు.

ప్రణాళికాబద్ధంగా సమ్మర్ క్యాంపులు : రాష్ట్రవ్యాప్తంగా త్వరలో నిర్వహించనున్న సమ్మర్ క్యాంపులను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులను శాప్ చైర్మన్ సూచించారు. ఏప్రిల్ 20వ తేదీ నాటికి అన్ని జిల్లాల డీఎస్డీఓలకు సమగ్ర సమాచారాన్ని పంపించాలని, పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకునేలా సర్క్యులర్ జారీ చేయాలన్నారు. ముఖ్యంగా సమ్మర్ క్యాంపుల నిర్వహణకు జిల్లా స్థాయిలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు డీఎస్డీఓలతో పాటు ప్రతీ జిల్లాకు కోచ్‌ను కూడా నియమించాలని సూచించారు. విద్యార్థులు కూడా వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా 26 జిల్లాల విద్యాశాఖాధికారులకు శాప్ నుంచి సర్క్యులర్ పంపించాలన్నారు. క్రీడాకారులకు నాణ్యమైన క్రీడాసామగ్రిని మాత్రమే



మాట్లాడుతున్న శాప్ చైర్మన్ రవి నాయుడు

అందజేయాలని, క్రీడాకారుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని వెల్లడించారు. సమ్మర్ క్యాంపులోని క్రీడాకార్యక్రమాలన్నీ క్రీడాయాప్‌లో ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేయాలని ఆదేశించారు.

క్రీడాయాప్‌పై దృష్టి సారించాలి

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన క్రీడాయాప్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, దానికి అనుగుణంగా శాప్ అధికారులు, సిబ్బంది, డీఎస్డీఓలు, కోచ్‌లు, ఐటీ సభ్యులందరూ కసరత్తు చేయాలని అన్నారు. క్రీడాకారులకు సంబంధించిన వివరాలన్నింటినీ యాప్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. ముఖ్యంగా క్రీడాయాప్‌లో లేని అసోసియేషన్లు, క్రీడాకారులకు సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందులు పడతారన్నారు. తప్పనిసరిగా క్రీడాకారులందరూ యాప్‌లో నమోదు కావాలన్నారు. ప్రచార, సామాజిక మాధ్యమాల ద్వారా శాప్ కార్యకలాపాలను విస్తృతం చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా క్రీడాకారుల విజయాలను ప్రసార, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు.

సహజ ప్రసవాలకే ప్రాధాన్యత

అంకుర ఆసుపత్రి వైద్యురాలు బి.సౌమ్య బండిల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఇటీవల కాలంలో విస్తత ప్రచారంలో ఉన్న సిజేరియన్ శస్త్ర చికిత్సలకు అంకుర ఆసుపత్రి వ్యతిరేకమని, తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్ విధానాన్ని ఎంచుకుంటామని సీనియర్ గైనకాలజిస్ట్ బి.సౌమ్య బండిల అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ, మూడు దశాబ్దాలు వెనక్కి వెళితే సిజేరియన్ అనే పేరు కూడా మహిళలకు తెలిసేది కాదన్నారు. కొన్ని సందర్భాల్లో పరిస్థితుల దృష్ట్యా, మరికొన్ని సందర్భాల్లో గర్భిణీ కోరిక మేరకు సిజేరియన్ శస్త్ర చికిత్సకు ఆదరణ పెరుగుతున్నప్పటికీ సాధారణ ప్రసవాల వల్ల గర్భిణులకు భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా విజయవాడలోని అంకుర ఆసుపత్రి ఈ విధానాన్ని ఎంచుకుందని తెలిపారు. ఆసుపత్రిలోని సహాయక



సిబ్బంది, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్భయంగా సహజ ప్రసవాన్ని ఎంచుకోవడానికి మహిళలకు తగిన శక్తిని అందించటం ద్వారా ఈ అనుభవాన్ని పునర్నిర్వచిస్తోందన్నారు. ముఖ్యంగా స్త్రీలను శారీరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా సహజ ప్రసవానికి సిద్ధం చేసే సమగ్ర విధానం తీసుకువచ్చిందని తెలిపారు. నిపుణులైన ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్టులు, ఫిజియో థెరపిస్టులు, డైటీషియన్లు, శిక్షణ పొందిన డౌలాలతో సహా ఆసుపత్రి అంకితభావంతో కూడిన బృందం ప్రతి మహిళతో సన్నిహితంగా మెలగడం ద్వారా గర్భిణీల్లో నూతన శక్తిని పెంపొందిస్తామన్నారు. అంకుర హాస్పిటల్ ప్రస్తుతం సహజ ప్రసవ సేవలపై 25శాతం తగ్గింపును అందిస్తోందని తెలిపారు. గర్భిణీలు మాతృత్వ ప్రయాణాన్ని వేడుక జరుపుకోవడానికి, బేబీ షవర్లు, కేక్ కటింగ్ వంటి ఆనందకరమైన కార్యక్రమాలను కూడా అంకుర హాస్పిటల్ నిర్వహిస్తుందని వెల్లడించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : డివి కృష్ణ

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఇటీవల కురిసిన ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రెండు మూడు సంవత్సరాలుగా మామిడి పంటకు పూతస్థాయి నుండి అనేక రకాలుగా తెగుళ్లు ఆవరించడం వలన రకరకాల పురుగులు, మంగులు, మచ్చలు ఏర్పడుతున్నాయన్నారు. దీనివల్ల పెట్టుబడి రాక, దిగుబడి లేక, గిట్టుబాటు ధర లేక ఎంతో నష్టపోతున్నారన్నారు. వారి పంటకు రక్షణ కల్పించే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. వరి పంట లోగల 1010 రకం కలిగిన వరి విత్తనాలను ఇతర రకాల విత్తనాలతో పండించే పంటతో పాటు రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతు వ్యవసాయ కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆ పంటకు గిట్టుబాటు ధర అందించాలని ఆయన



సమావేశంలో మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు, పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, సిపిఎం నాయకులు పులిబళ్ళ ఏడుకొండలు, గద్దల రామకృష్ణ, ఆడిమిల్లి కిషోర్, వినుకొండ రంగరాణి, కోలేటి రమేష్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న మూర్తి

సైబర్ నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ 131వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కానూరులోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెల్ నేరాలపై అవగాహనా సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ సెల్ సబ్ ఇన్‌స్పెక్టర్ మూర్తి విద్యార్థులకు సైబర్ నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సర్కిల్ హెడ్ అభిజిత్ సిన్హా, విజయవాడ ఎంసిసిఎజిఎం భిక్షపతి, ఐటి చీఫ్ మేనేజర్ శాంత కుమార్, ఐటి సీనియర్ మేనేజర్ టి.వేణు గోపాల్, పలువురు బ్యాంక్ అధికారులు, పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఈలప్రోలు సెక్టార్ పరిధిలోని 24 అంగన్వాడీ కేంద్రాలలో సెక్టార్ సూపర్వైజర్ జి.రమాదేవి ఆదేశాల మేరకు పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి నేతాజీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా అవగాహన కార్యక్రమంలో పరిశుభ్రత, శిశువుల్లో ఇన్ఫెక్షన్ నివారించడానికి చేతులు కడుక్కోవడం, హ్యాండ్ వాష్ తల్లులకు అవగాహన కల్పించారు. కౌమార దశలో ఉన్నవారు, గర్భిణులకు రక్తహీనత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ అంగన్వాడీ కార్యకర్త కృష్ణకుమారి అంగన్వాడీ సహాయకురాలు, జ్యోతిర్మయి, ఏరియాలోని లబ్ధిదారులు పాల్గొన్నారు. **వత్సవాయి :** పెనుగంచిప్రోలు మండలంలోని లింగగూడెం గ్రామంలో, పెనుగంచిప్రోలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు అంగన్వాడీ సూపర్వైజర్ ఉషారాణి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు శ్రేష్టమన్నారు. పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు ఇస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.

రెజ్లింగ్ క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి - వన్ టౌన్ : ఇటీవల రాజమండ్రి లో జరిగిన. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పతకాలు సాధించిన ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ క్రీడాకారులను పాఠశాల కమిటీ కార్యదర్శి కె ఎల్ వి మోహనరావు శుక్రవారం అభినందించారు. ఈ సందర్భం గా జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ కమిటీ చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.బాక్సింగ్,రెజ్లింగ్, రగ్బీ, ఫెన్సింగ్,తైక్వాడో క్రీడలకు పూర్తి క్రీడా సదుపాయాలు తమ పాఠశాలలో ఉన్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పోటీల్లో చక్కటి ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో బి.కుమార్, సిహెచ్ తునిల్ బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు తెలిపారు.